

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త


## జిల్లా స్థాయిలో పాఠశాలలకు గుర్తింపురావాలి



**కలువాయి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** ప్రభుత్వం అందిస్తున్న అన్ని వసతి సౌకర్యాలతో విద్యార్థులకు మంచి బోదనతో పాఠశాలలను జిల్లా స్థాయిలో గుర్తింపు తీసుకొని రావాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి జి.సుధీర్‌బాబు తెలియజేశారు. మండలంలోని పెన్నబద్వేలు ఎంపియుపిఎస్ పాఠశాలను శుక్రవారం జిల్లా మానటిరింగ్ అకడమిక్ మానటిరింగ్ అధికారి సుధీర్‌బాబు ,ఎంఇఒ ఎం బాలకృష్ణారెడ్డి తనిఖీ నిర్వహించారు.పాఠశాలలో జరుగుతున్న అనేక కార్యక్రమాలతోపాటు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన బైజ్యూస్ ట్యాబ్‌ల పనితీరు ఆవశ్యకతను పరిశీలించి విద్యార్థులకు,ఉపాధ్యాయులకు పలుసూచనలు సలహాలు తెలియజేశారు.అనంతరం పాఠశాల నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యా అమృత మహోత్సవం ప్రాజక్టు రూపకర్త ఉపాధ్యాయని నిజమాల లక్ష్మీని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమానికి సహకారం అందించిన ప్రధానోపాధ్యాయులు ఎస్ ఓబులేసును ఈ సందర్భంగా వారు అభినందించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరెడ్డి,పద్మావతమ్మ,జి.వి మురళీకృష్ణా,సిఆర్‌పిలు నాగేశ్వరరావు,మహేశ్వర్,పాల్గొన్నారు.

## చోరి కేసులో నిందితులు అరెస్టు



**ఉదయగిరి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** ఉదయగిరి సర్కిల్ కార్యాలయంలో సిఐ వి.గిరిబాబు ,ఎస్ఐ ఎన్ ప్రభాకర్‌తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటుచే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా ఎస్‌పి సిహెచ్ విజయరావు ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్ చేపట్టిన సమయంలో వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ ప్రభాకర్ సిబ్బంది దాడులు చేసి పలు చోరి కేసులలో నిందితులుగా ఉన్న నలుగుర్ని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుండి 2 మేకలు,90 కిలోల కాఫర్ ,ఒక మోటార్‌బైకు పలు ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు. పట్టుబడిన వారిలో పలు దొంగతనాల కేసులు జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదు అయి వున్నాయని అన్నారు.వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు.

## కృష్ణపట్నంలో ఆరోగ్య వైద్య శిబిరం



**ముత్తుకూరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త** కృష్ణపట్నంలో శుక్రవారం ఆదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ కార్పోరేట్ ఆధ్వర ంలో వైద్యశిబిరం నిర్వహించారు.కంపెనీ సామాజిక బాధ్యతలో భాగంగా ఆదాని ఫౌండేషన్,అపోలో ఫౌండేషన్ భాగస్వాయ్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు.ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.కృష్ణపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.80మందికి పైగా రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం జరిగిందని ఫౌండేషన్ ప్రతినిధి రాజేష్ రంజన్ తెలిపారు.వీరిలో 9మందికి ప్రత్యేకంగా క్యాన్సర్ పరీక్ష నిర్వహించామన్నారు.వీరి నమూనాలను నెల్లూరులోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి పరీక్షల కోసం పంపిచామని చెప్పారు.ఈ వైద్య శిబిరంలో ఆదానీ ఫౌండేషన్‌కు చెందిన ఎమ్.గాయత్రీతో పాటు సుహర్షన్,పలువురు వైద్యులు పాల్గొన్నారు.వైద్య శిబిరానికి వచ్చిన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

## క్రీడల్లో ఆదానీ విద్యామందిర్ విద్యార్థుల ప్రతిభ



**ముత్తుకూరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త** ఆదానీ విద్యామందిర్‌లో విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపారు.పలు పథకాలను సాధించినట్లు పోర్టు అధికారి గంటా వేణుగోపాల్ తెలిపారు.సర్వేపల్లి నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన క్రీడల పోటీల్లో ముత్తుకూరు ఆర్అండ్ఆర్ కాలనీ ఆదానీ విద్యామందిర్‌కు చెందిన 40మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనపరిచి పథకాలను సాధించి కళాశాలకు మంచిపేరు సంపాదించారు.చదువుతోపాటు క్రీడలనూ ఆదానీ ఫౌండేషన్ ప్రోత్సహిస్తుందని విజేతలైన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ విద్యార్థి బలవన్మరణంపై ఇద్దరు అరెస్ట్



**కావలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి తేలపూల ప్రదీప్ బలవన్మరణానికి కారకులైన ఇద్దరు వ్యక్తుల్ని అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. డిఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ మాట్లాడారు. ప్రదీప్ బలవన్మరణానికి కారకులైన బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన శెట్టిపల్లి సన్ని, ఇదే మండలం బేతనీయపేటకు చెందిన ప్రేమల దిలీప్‌లను అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ తెలిపారు. బోగోలు మండలం పాతబిట్రగుంట గ్రామానికి చెందిన కొర్సిపాటి ప్రసన్నకుమార్‌రెడ్డి పరారులో వున్నట్లు తెలిపారు. ఇతనిని ఎ1 ముద్దాయిగా గుర్తించామన్నారు. పాత బిట్రగుంట గ్రామానికి చెందిన ఈ ముగ్గురు వ్యక్తులు మంచి స్నేహితులు అని తెలిపారు. పరారులో వున్న ప్రసన్నకుమార్‌రెడ్డిపై బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్‌గా వుందని తెలిపారు. ప్రసన్నకుమార్‌రెడ్డి, సన్నిలు ఇద్దరు ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల పక్కన వున్న పాత హాస్టల్స్ గ్రౌండ్‌లో మద్యం సేవిస్తూ వుంటారన్నారు. అప్పుడప్పుడు గ్రామానికి దగ్గర హైవే అండర్‌పాస్ వద్ద పానీపూరి బండి దగ్గర వుంటారన్నారు. ఈ సమయంలో ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పానీ పూరి బండి దగ్గరకు వస్తూపోతుంటారన్నారు. కళాశాలలో చదువుతున్న దేశిరెడ్డి నరసింహారెడ్డి అలియాస్ సైదా, తొట్టెంపూడి వాసు వీరికి పరిచయమయ్యారన్నారు. రెండు నెలల క్రితం నరసింహారెడ్డి, వాసులు వాళ్ళ కళాశాలలో చదువుతున్న జూనియర్స్ నవీన్, ఓబుల్‌రెడ్డి, లక్ష్మినరసింహారెడ్డి, మృతుడు ప్రదీప్‌లను వారికి పరిచయం చేశారన్నారు. అప్పటి నుండి వీరందరిని భయపెట్టి దౌర్జన్యం చేస్తూ వారి దగ్గర డబ్బులు వసూలు చేసి మందు, బిర్యానీ తెప్పించుకొని ఆర్ఎస్ఆర్ హాస్టల్ గ్రౌండ్‌లో తాగుతుండేవారన్నారు.ఈ నెల 12వ తేది పానీపూరి బండి దగ్గర ఈ జూనియర్ విద్యార్థుల్ని బెదిరించి డబ్బులు అడగడం వారు లేవని చెప్పడం జరిగిందన్నారు. దీంతో రెచ్చిపోయిన ముద్దాయిలు దాడికి పాల్పడటం జూనియర్స్ అక్కడి నుంచి హాస్టల్స్‌కు వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఈ నెల 14వ తేది ప్రసన్నకుమార్‌రెడ్డి, సన్నిలు ఆర్ఎస్ఆర్ కళాశాల పక్కనే వున్న పాత హాస్టల్‌కు నరసింహారెడ్డిని పిలిపించి కర్రతో దాడి చేసి బెదిరించారన్నారు. మందుకు డబ్బులు ఇవ్వమని బెదిరించడం, లేవని ఆ విద్యార్థి చెప్పడం జరిగిందన్నారు. అయితే మీ ఫ్రెండ్స్‌కు ఫోన్ చేసి ఫోన్‌పే ద్వారా డబ్బులు వేయించమని దాడి చేసి బెదిరించారన్నారు. లక్ష్మినరసారెడ్డి,నవీన్, మృతుడు ప్రదీప్ వారందరూ అక్కడికి రావడం జరిగిందన్నారు. వారిని కూడా డబ్బులు అడిగారన్నారు. ఈ జూనియర్లను 200 మీటర్లపై వున్న గ్రౌండ్ చుట్టూ పరిగెత్తించి గుంజిలు పెట్టించారన్నారు. ముద్దాయిల టార్చర్ భరించలేక ప్రదీప్ ఈ నెల 18వ తేది కావలి రైల్వే ట్రాక్ మీద చనిపోయాడన్నారు. ఇద్దరిని పట్టుకొని విచారించగా ఈ వివరాలు వెల్లడించారన్నారు. ముద్దాయిల్ని తన పర్యవేక్షణలో రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్, బిట్రగుంట ఎస్ఐ చినబలరామయ్య, పోలీస్ సిబ్బంది ముద్దాయిలను అరెస్ట్ చేశారన్నారు.

## హెచ్ఐవి బాధితులకు ప్రత్యేక కంటి వైద్య శిబిరం

**నెల్లూరు ఫిబ్రవరి 24, ప్రభాతవార్త-వైద్యం** హెచ్ఐవీతో బాధపడుతున్న వారికోసం వచ్చే నెల 3వ తారీఖు నుంచి 10వ తారీఖు వరకు స్థానిక దర్గామిట్టలో ఉన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎన్ఆర్‌టి సెంటర్‌లో ప్రత్యేక ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత కంటి పరీక్షలతోపాటు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేస్తామని పేర్కొన్నారు. మందులు పంపిణీ చేస్తామని, ఈ అవకాశాన్ని రోగులు వినియోగించుకోవాలని కోరారు.

# అత్యంత భక్తిశ్రద్దల నడుమ చక్రస్నానం



**బుచ్చి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం లోని రామకృష్ణానగర్‌లో కొలువువైవున్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వరసా ్వమి వారి సన్నిధిలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి వారికి చక్రస్నానం అత్యంత భక్తి శ్రద్దల నడుమ నిర్వహించారు. అర్చకుల వేదమంత్రోచ్చరణ నడుమ ఆలయ వాతవారణం ఆద్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.చక్రస్నానం సమయంలో గోవిందనామాలు మారు మ్రోగాయి.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గాదంశెట్టి వెంకటేశ్వర్లు,ఉమా (సత్యనారాయణ పెయింట్స్), కనిగెల్ల్పుల సురేష్‌బాబా, స్వప్న.రిచ్‌గోల్డ్ రెయిన్‌బో సూపర్‌మార్కెట్ వారు వ్యవహారించారు.కార్యక్రమంలో ముఖ ్య అతిధులుగా అర్బన్ ఆర్యవైశ్య ప్రెసిడెంట్ పేర్ల సీతారామరావు దంపతులు పిఎస్ఆర్ గ్రూప్ సభ్యులు వ్యవహారించారు.కార్యక్రమంలో తన్నీరు సుధాకర్,గాదంశెటి ్ట సత్యనారాయణ,సరాబు నాగయ్య,విజ్జి ఆర్ట్స్ అధినేత విజయ్, కోటేశ్వరరావు జ్యూయలరీ వారు పాల్గొన్నారు.పూజా కార ్యక్రమాలను నరసింహచారి,చంద్రస్వామి నిర్వహించారు.కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు.

# సఫాయి మిత్ర సురక్ష మార్గదర్శకాలతో కార్మికులకు రక్షణ



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త** సఫాయిమిత్ర సురక్ష మార్గదర్శకాలను కార్మికులు పాటిస్తే రక్షణ కవచంగా ఉంటుందని నగర కార్పొరేషన్ కమీషనర్ హరిత అన్నారు.కేంద్రం ప్రభుత్వం నిర్ధేశించిన మార్గదర్శకాలతో కార్పొరేషన్ కార్మికులు నిబంధనలు పాటించాలని కోరారు.శుక్రవారం సఫాయి మిత్ర సురక్ష చాలెంజ్ పథకం అమల్లో భాగంగా నెల్లూరు సిటీలో కొన్ని ప్రాంతాలను కమీషనర్ ప్రత్యేకంగా పరిశీలించారు. ములుముడి,బస్టాండ్ కూడలి,రామూర్తి నగర్ తదితర ప్రాంతాలలో ఆమె విస్రృతంగా పర్యటించారు.భూగర్భ డ్రైన్ కార్మికులు,డిస్లెడ్జింగ్ ఆపరేటర్ల ద్వారా ఆధునిక మరయంత్రాల సహాయంతో పారిశుధ్యం చేపట్టవచ్చునని చెప్పారు.ఈ యంత్రాలను కమీషనర్ అధికారులు బృందంతో కలిసి పనితీరును పరిశీలించడం జరిగింది. ఆయా ప్రాంతాలలో మ్యాన్‌హోల్స్‌లో శుభ్రం చేసేందుకు మానవరహిత అధునాతన యంత్రాలను వినియోగించనున్నారు. బాండీకూట్,జట్టింగ్ మిషన్ల వినియోగాన్ని హరిత తిలకించారు.అనంతరం హరినాథపురంలోని భూగర్భ డ్రైన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్టీ ప్లాంట్‌ను తనిఖీ చేశారు. మురుగునీటి శుద్ధి విధానాన్ని పరిశీలించారు.ఈ కంట్రోల్ కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ రకాల సేవలతోపాటు పారిశుధ్య నిర్వహణా పనులను సమగ్ర సమాచార వ్యవస్థను కమీషనర్ చూసి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ నగరపాలక సంస్థ అందించిన యూనిఫామ్,చేతి తొడుగులు,హెల్మెట ్,బూట్లు ,మాస్కులు,కార్మికులకు అందించారు.వీటిని అందరూ తప్పనిసరిగా వినియోగించాలని దీనివల్ల ప్రమాదాల నుంచి బయటపడవచ్చునని చెప్పారు.ఈ సమావేశంలో ఎస్ఈ సంపత్ కుమార్,ఈఈ చంద్రయ్య,ఏఈ మాధవి పాల్గొన్నారు.

# తాగునీరు, పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలి



**కావలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలో తాగునీరు, పారిశుధ్య సమస్యలు పరిష్కరించి, మున్సిపల్ అవినీతిపై విచారణ జరపాలని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నేతలు డిమాండ్ చేశారు.కావలి మున్సిపల్ కార్యాలయానికి శుక్రవారం వచ్చిన మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ కరవది భాస్కర్, టిడిపి నేత జ్యోతిబాబురావు,సిపియం నేత పసుపులేటి పెంచలయ్య, గడే నాగార్జున, పి.కృష్ణమోహన్‌లు మాట్లాడారు. కావలి పట్టణంలో తాగునీటి సమస్య చాలా తీవ్రంగా వుందన్నారు. గత పది రోజులుగా పట్టణ ప్రజలకు తాగునీరు అందించలేని దుస్థితిలో మున్సిపల్ అధికారులు వున్నారన్నారు. నీటి పైపులు పగిలిపోవడం రిపేరు చేయడం నిత్యం జరుగుతున్నాయన్నారు. రిపేర్ల వల్ల రోజుల తరబడి తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నం చేయకుండా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకే మున్సిపాల్టీ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ట్యాంకర్లకు పెడుతున్న ఖర్చుతో మున్సిపల్ ఖజానాకు భారీగా గండిపడుతుందన్నారు. అమృత పథకం క్రింద తాగునీటి పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల నిర్మాణం గతంలోనే దాదాపు పూర్తయినా కూడా వాటిని తక్షణమే పూర్తి చేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఎందుకు చూపడం లేదో అర్ధం కావడం లేదన్నారు. వెంటనే అమృత పథకం పనులు పూర్తి చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కావలి పట్టణంలో పారిశుధ్యం దారుణంగా వుందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా దోమల నివారణకు ఫాగింగ్ లేదన్నారు. కాలువల వద్ద బ్లీచింగ్ వేయడం లేదన్నారు. ఇప్పుడు నామమాత్రంగా కొన్ని చర్యలు చేపడుతున్నారన్నారు. కావలి పట్టణంలో పందులకు కొదవ లేదన్నారు. కావలి పారిశుధ్యానికి పందులు తీవ్ర ఆటంకంగా మారాయన్నారు. వాటి నివారణకు మున్సిపల్ చర్యలు తీసుకోవడం లేదన్నారు. పట్టణ జనాభాకు తగిన విధంగా కార్మికులు, సిబ్బంది లేరన్నారు. ఉన్న కార్మికుల మీదే ఎక్కువ భారం పడుతుందన్నారు. కావున కార్మికులను, సిబ్బందిని పెంచి పారిశుధ్యం మెరుగుపర్చాలని కోరారు. కావలి మున్సిపాల్టీలో అవినీతి విలయతాండవం చేస్తుందన్నారు. అక్రమ లేఅవుట్లకు, అక్రమ షాపింగ్ మాల్స్ నిర్మాణాలకు నిలయంగా మారిందన్నారు. మున్సిపాల్టీ స్థలాల ఆక్రమణ యథేచ్ఛగా జరుగుతుందన్నారు. మున్సిపాల్టీలో ఏ అనుమతులకైనా భారీ మొత్తంలో ప్రజలు ముడుపులు చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. కావున వెంటనే వీటిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థినిపై హత్యాయత్నం కేసులో సైకో ఖాదర్‌బాషా అరెస్ట్



**కావలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** కావలి వెంగళరావునగర్‌కు చెందిన 8 సంవత్సరాల వయసు కల్గిన 2వ తరగతి చదువుతున్న విద్యార్థిని చోడ హవ్యశ్రీప్రియపై సైకోగా మారిన 27 సంవత్సరాలు వయసు వున్న షేక్ ఖాదర్‌బాషా గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ సంఘటనలోని ముద్దాయి ఖాదర్‌బాషాను అరెస్ట్ చేసి శుక్రవారం కావలి డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ వెంకట రమణ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కావలి పట్టణ తుఫాన్‌నగర్ గోడౌన్ రోడ్డుకు చెందిన షేక్ ఖాదర్‌బాషా అల్లరిచిల్లరగా తిరుగుతూ పాఠశాల పిల్లలను ఏడిపిస్తూ వుంటాడన్నారు.

అతనిని మందలించడం జరిగిందన్నారు. ఈ నెల 23వ తేది సాయంత్రం శ్రీ పొట్టి శ్రీరాములు ప్రైమరీ పాఠశాల నుండి వస్తున్న ఈ విద్యార్థినిని హత్య చేయాలన్న ఉద్దేశంతో బ్లేడ్‌తో గొంతు కోయడం, విద్యార్థిని తండ్రి చోడ శివకృష్ణ చూసి కేకలు వేయడం పక్కింటి వారి రావడం ముద్దాయి పరారు కావడం అన్ని క్షణాల్లో జరిగిపోయాయన్నారు. ఈ దాడిలో గాయపడ్డ విద్యార్థినిని వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేర్పించి టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో చేర్పించారన్నారు. ఫిర్యాదును పురస్కరించుకొని పోలీసుల్ని రంగంలోకి దింపామన్నారు. తన ఆదేశాల మేరకు కావలి టు టౌన్ ఇన్‌చార్జ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, టు టౌన్ ఎస్ఐ మాల్యాద్రి, సిబ్బంది ముద్దాయి కోసం గాలింపు చేపట్టడం జరిగిందన్నారు.ఈ రోజు బుడమగుంట రైల్వే గేటు సమీపంలో వలపన్ని పట్టుకోవడం జరిగిందన్నారు. విచారణలో చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడన్నారు. నిందితుడు షేక్ ఖాదర్‌బాషా గత 8 సంవత్సరాల నుంచి గంజాయికి అలవాటు పడి మానసిక ఆరోగ్య సమస్యలతో సైకోగా మారాడన్నారు. ముద్దాయిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో కావలి టు టౌన్ ఇన్‌చార్జ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు,రూరల్ సిఐ రాజేష్, టు టౌన్ ఎస్ఐ మాల్యాద్రిలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త** నెల్లూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ పరిశీలన శుక్రవారంతో ముగిసింది.స్థానిక కలెక్టరేట్లో జాయింట్ కలెక్టరేట్ చాంబర్‌లో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ పత్రాలను పరిశీలించారు.జేసి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.కూర్మనాధ్‌కి సమర్పించిన పత్రాలను క్షుణంగా పరిశీలించారు.ప్రశాంతంగా నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసింది.జిల్లా రిటర్నింగ్ అధికారి వెంకట నారాయణమ్మ,నుడా విసి బాపిరెడ్డి, నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు ఉన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన మేరిగ మురళీధర్

**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త** నెల్లూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవమైయ్యే ్సాచనలు కనపడుతున్నాయి.శుక్రవారం నామినేషన్లపరిశీలన జరిగిన అనంతరం ఆ పార్టీ అభ్యర్థి మేరుగ మురళీధర్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు.శుక్రవారం జిల్లా కేంద్రమైననెల్లూరు కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కూర్మనాధ్ నిర్వహించిన నామినేషన్ల పరిశీలన కార్యక్రమానికి తిరుపతి ఎంపి గురుమూర్తితో కలిసి ఆయన పాల్గొన్నారు.పరిశీలన ప్రక్రియ అనంతరం కేవలం మేరుగ మురళీధర్ నామినేషన్ పత్రాలు ఒక్కటే ఉంది.అన్నీ విధాలా సరిగా ఉండటంతో సోమవారం జరిగే నామినేషన్ పత్రాలఉపసంహరణ కార్యక్రమం అనంతరం అధికారకంగా ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు ప్రకటిస్తారు.అదేరోజు ధృవీకరణ పత్రాన్ని కూడా అందజేస్తారు.నెల్లూరులో మురళీధర్ పాత్రికేయులతో మాట్లాడుతూ దేశ చరిత్రలో ఇప్పటివరకూ రాష్ట్రంలోనూ జరగని విధంగా 18ఎమ్మెల్సీ స్థానాలకు గాను 14స్థానాలను బడుగు,బలహీన వర్గాల వారికి కేటాయించిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి నవయుగ అంబేద్కర్ అనికొనియాడారు.ఈ సమావేశంలో సూళ్లూరుపేట మున్సిపల్ చైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి,చిట్టిమూరు వైయస్సార్ కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి,నల్లపురెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి,పేటరాజు రామిరెడ్డి,గొట్టికాటి రవీంధర్‌రెడ్డి,శ్రీకర్‌రెడ్డి,బొక్కిసం రమేష్,న్యాయవాది తెనాలి శ్రీనివాసులు,పాండురంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్‌గా గొల్లపల్లి

**కోవూరు,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** రాష్ట్ర పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్‌గా గొల్లపల్లి విజయ్‌కుమార్ శుక్రవారం సంఘం ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం విజయ్‌కుమార్ నెల్లూరు జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. తనపై నమ్మకం ఉంచి తనకు ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి, మంత్రులకు , జిల్లా ఎమ్మెల్యేలకు , పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా విజయ్‌కుమార్ తెలిపారు.

అనంతరం ఆయనను ఎమ్మెల్యే ప్రసన్న శాలువాతో, బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎస్. నరసింహులురెడ్డిలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## 144వ ఎల్‌సి గేటు వద్ద కష్టాలు తీరేదెప్పుడు




**బిట్రగుంట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బోగోలు బజారు సెంటర్ నందు గల ఎల్‌సి గేటు 144వ వద్ద ట్రాఫిక్ కష్టాలు ఎప్పుడు తీరుతాయని వాహన దారులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఈ గేటు లెవల్ క్రాసింగ్ గేటు కావడంతో గేటు మూతపడితే గంట నుంచి గంటన్నర వరకు దాదాపుగా వేచివుండాల్సి వస్తుందన్నారు. గేటుకు పడమర వైపున 20 గ్రామాలువుండటం, తూర్పు వైపున కూడా గ్రామాలు అధికంగా వుండటంతో పడమర గ్రామాలలో తీవ్ర అనారోగ్య పరిస్థితులు ఎదురైనప్పుడు 108 అత్యవసరం వాహనం పోవాలన్నా కూడా గేటు మూతతో ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొని వుంది. ఎంతో రద్దీగా వున్న ఈ గేటు వద్ద రైల్వే, ఆర్‌అండ్‌బి శాఖ వారు గతంలో ఫ్లైవోవర్ బ్రిడ్జికి రూపకల్పన చేసి నిధులు కూడా మంజూరు చేశారు. అయితే ఇంత వరకు ఆ దిశగా ఎలాంటి పనులు మొదలు కాకపోవడంతో ఈ కష్టాలు ఎప్పుడు తీరుతాయని వాహనదారులు ఎదురుచూస్తున్నారు. కావలి నియోజకవర్గ పరిధిలో ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ఒక పార్లమెంటు సభ్యులు వుండి కూడా ఎల్‌సి గేటు స్థానంలో ఫ్లైవో వర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోలేదని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా ఇక్కడ ట్రాఫి క్‌ని దృష్టిలో వుంచుకొని త్వరితగతిన ఫ్లైవోవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా రాజ్యసభ్యులు, పార్లమెంటు సభ్య లు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నూతన వధూవరులకు శానం దంపతులు బీరువా వితరణ



**కావలి రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** కావలి 18వ వార్డుకు చెందిన ఉపాధ్యాయులు శానం కృష్ణ, ప్రణీత దంపతులు అదే వార్డులో వుంటున్న కొమరగిరి రమణయ్య, సుజాత దంపతుల కుమారుడు వాసు,కోడలు పోలమ్మల వివాహం సందర్బంగా శుక్రవారం బీరువా బహుకరించారు. తన వార్డులోని ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించి వారి కష్ట సుఖాల్లో తోడునీడగా వుంటూ వారికి ఏ కష్టం వచ్చినా సహాయ సహకారాలు అందిస్తూ ఎంతో మందికి విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు శానం కృష్ణ, ప్రణీత దంపతులు అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్బంగా శానం కృష్ణ, ప్రణీత దంపతులు మాట్లాడుతూ 18వ వార్డు ప్రజలు మాకు ఆత్మబంధువులతో సమానమన్నారు. వార్డు ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో వుంటామన్నారు. మా వార్డులో గత 10 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు.రాబోవు రోజుల్లో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఇప్పటికి 50 బీరువాలను వార్డు ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా పెళ్ళిళ్లకు అనేక పెళ్లి వస్తువులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు.తుఫాన్‌నగర్ ప్రజలకు జీవితాంతం అందుబాటులో వుంటామన్నారు. నూతన వధూవరుల వివాహానికి వెళ్లి వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. షాహుల్, జలీల్, వలి, సిరిబాబు, వెంకటేశ్వర్లు, నారాయణ, నాని, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

## నూరుశాతం ఫలితాలు సాధించాలి



**కోవూరు,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** జిల్లాలో పదవ తరగతి విద్యార్థుల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పురోగమిలో భాగంగా జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఇళ్లకు వసతి గృహంలో చదువుతున్న విద్యార్థుల దగ్గరకు వెళ్లి పదవ తరగతికి సంబంధించిన విషయాలపై వారితో ప్రత్యేకంగా చర్చించడం జరిగిందని జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రదానోపాధ్యాయులు డి. రవీంద్రబాబు తెలిపారు. కోవూరు పట్టణంలోని పలు గృహాలకు సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు వెళ్లడం జరిగిందని ఈ సందర్బంగా విద్యార్థులకు తల్లిదండ్రులకు పలు సూచనలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఏప్రిల్‌లో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ప్రతి విద్యార్థి పురోగమి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్ డి.సర్దార్, సంక్షేమాధికారి వెంకట్రావు, సీఆర్‌పీ హరీష్, తదితరులు ఉన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ ఈ నెల 26న



**కోవూరు,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళా శాలలో ఈ నెల 26వ తేది ఆదివారం కోవూరు, ఆత్మకూరు, నెల్లూరు ఏఎస్‌డబ్ల్యూల పరిధిలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ తదితర అం శాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏఎస్‌డబ్ల్యూ మనోజ్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్, డైరెక్టర్ టీవీఎల్‌ఎన్ కుమార్‌తో చర్చించారు. మొత్తం ఈ సదస్సుకు 200 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు హాజర వుతున్నారని, ఏప్రిల్‌లో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఈ కెరియర్ గైడెన్స్ నిర్వహిస్తున్నట్లు ఇందుకు గీతాంజలి కళాశాల యాజమాన్యం సహకరిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## యువగళంలో నారా లోకేష్‌ను కలిసిన దినేష్‌రెడ్డి



**కోవూరు,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రలో శుక్రవారం తిరుపతిలో కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినే ష్‌రెడ్డి కలిసి శాలువాతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్బంగా దినేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో జరుగుతున్న అవినీతి, అక్రమాల వ్య వస్థలు పోవాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రావాలని ఇపనపటికే ప్రజలు పేర్కొం టున్నారన్నారు. కోవూరు నియోజకవర్గంలో యువగళం పాదయాత్రలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్త లు, అభిమానులు పెద్ద ఎత్తున ఎదురుచూస్తున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నారా లోకేష్ వెంట ఎంత దూరమైనా నడిచేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్బంగా నారా లోకేష్ దినేష్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కృష్ణచైతన్య, వీరేంద్ర, జూగుంట పురుషోత్తం, తదితరులు ఉన్నారు.

## గృహసారధులే వైసీపీకి రధసారధులు

వలేటివారిపాలెం పిబ్రవరి 24, ప్రభాతవార్త సచివాలయ కన్వీనర్లు, గృహసారధులే వైసీపీ విజయానికి రధసారధులు కావాలని వలేటివారిపాలెం మండల జేసీఎస్ కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, మండల మీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి అన్నారు. శుకృవారం మండలంలోని నలదలపూరులో సచివాలయ కన్వీనర్లు, గృహసారధులకు రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయానికి అనుసరించాల్సి న వ్యూహరచనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనంతరం అధిష్టానం ఆదేశానుసారం ప్రణాళికాబద్దంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు మరియు ప్రజల అవసరాలు, సమస్యలు తదితర అంశాలపై ప్రజలతో చర్చించాల్సి న బాధ్యత కన్వీనర్లు, గృహసారధులపై ఉందన్నారు. జిల్లా రైతు సలహాసంఘం నేత అనుమోలు లక్ష్మీనరసింహం, వైసీపీ నేత వెంకటస్వామి, యువనేతలు యాళ్ల శివకుమార్‌రెడ్డి, నాగిరెడ్డి వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.నలదలపూరు మాజీ సర్పంచ్ ఉన్నం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నలదలపూరులో సుమారు 42మంది కన్వీనర్లు, గృహసారధులు పనిచేస్తున్నట్లు తెలిపారు. స్దానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నలదలపూరు సర్పంచ్ దువ్వూరి కృపమ్మ గ్రామసీనియర్ నేతలు అత్తోటి మాలకొండయ్య,గణిపినేని మాలకొండయ్య, చల్లా కృష్ణారావు, ఉన్నం శ్రీనివాసులు అత్తోటి శ్రీనివాసులు తదతరులు పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా సమక్షంలో నిర్వహించారు.

## సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**కోవూరు,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఫిబ్రవరి నెల 28వ తేది సైన్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేలా ప్రధానోపాధ్యాయుడు ప్రత్యేక దృష్టి సారించాలని రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్ రాధాకృష్ణారెడ్డి అన్నారు. కోవూరులోని బాలికోన్నత పాఠశాలలో ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా భౌతిక శాస్త్రానికి సంబంధించి పలు విలువైన పుస్తకాలను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తమ అకడమిక్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలను వెలికి తీసేలా ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి మాట్లాడుతూ సైన్స్‌డే సందర్బంగా నూతన ప్రయోగాలపై ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ఉన్నారు.

## టిడిపి నేతల సమావేశం



**బిట్రగుంట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** బోగోలు మండల టిడిపి కార్యాలయంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా పరిశీలన, ఎన్నికల సన్నాహాకాలపై చర్చించారు. సమావేశంలో క్లస్టర్, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ నేతలు జిల్లా కార్యదర్శి కోదూరు వెంకటేశ్వర్లరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, కాండ్ర రఘురామనాయుడు, యన్నాబత్తిన వెంకటేశ్వర్లు,ఎర్రం వెంకటేశ్వర్లురెడ్డి, అన్నంగి ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివప్రసాద్‌కు ఘన సన్మానం



**ఉదయగిరి ఫిబ్రవరి 24ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలోని బాలుర గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్దుల ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ నుండి వచ్చిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు జి .శివప్రసాద్ కెరీర్ గైడెన్స్ పర్స నాల్టి డవలప్‌మెంట్ అంశాలపై 8,9,10 తరగతుల విద్యార్దులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉదయం నుండి మధ్యహ్నాం వరకు జరిగిన ఈకార్యక్రమానికి ప్రిన్సిపల్ మురళీకృష్ణా ముఖ్య అతిధిగా పాల్గోని విద్యార్దుల భవిష్యత్తుపై అవగాహన కలి ్పంచే మంచి కార్యక్రమం అని కొనియాడారు.కార్యక్రమం అనంతరం జి. శివప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు.ఇదే సందర్బంగా గత వారం నిర్వహించిన మెడికల్ కార్యక్రమం గురించి మురళీకృష్ణా మాట్లాడుతు గొప్పగొప్ప కార్యక్రమాలు పూర వ్ విద్యార్దులు నిర్వహిస్తున్నారని వారికి ప్రతే ్యకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఏఏజి వైస్ ప్రెసిడెంట్ సుమన్,రవికుమార్,సద్దాం హుసేన్, సంయుక్త కార్యదర్శి శ్రీదర్,తదితరులు పాల్గోన్నారు.

## ఎంఎల్‌సి అభ్యర్ది కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించుకుందాం



**పొదలకూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** పొదలకూరు పట్టణంలోని టిడిపి తూర్పు రాయలసీమ గ్రాడ్యూ యేట్ ఎంఎల్‌సి అభ్యర్ది కంచెర్ల శ్రీకాంత్‌నుఅత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని టిడిపి మండలాధ్యాక్షులు తలచిరు మస్తాన్‌బాబు ,బొద్దులూరు మల్లికార్జుననాయుడు పిలుపు నిచ్చారు.శుక్రవారం మండలంలోని తాటిపర్తి,బిరదవోలు,మహ్మదాపురం,గ్రామాలలో మరియు పట్టణాలలో బాలుర ,బాలికల పాఠశాలలో సచి వాల యాలలో ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులను కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బం గా మస్తాన్‌బాబు,మల్లికార్జున మాట్లాడుతు రాబోయే ఎంఎల్‌సి ఎన్నికలలో టిడిపి అభ్యర్దిని అత్యధిక మెజార్టీ తో గెలిపించుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని అన్నారు.యువతకు ఉద్యోగ,ఉపాధీ అవకాశాలపై సంపూర్ణ మైన అవగాహన ఆలోచనా శక్తిగల వ్యక్తి శ్రీకాంత్ అని తెలిపారు.ఇటువంటి వ్యక్తిని శాసనమండలికి పంపిస్తే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.పట్టభద్రులంతా ఆలోచించి అభివృద్దికి పట్టం కట్టాలని అన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు రామజోగినాయుడు, జమీర్,బాస్క ర్‌రెడ్డి ,సుధా కర్‌రెడ్డి,కృష్ణాయా దవ్,వెంకటరె డ్డి,రాజశేకర్‌రెడ్డి,అలుపూరు శ్రీనివాసులు,హనుమాన్‌రెడ్డి ,సుబ్బురామిరెడ్డి, శివారెడ్డి,గూడూరు శ్రీనివాసులు,చిన్నాయాదవ్,సందీప్,కందే సురేష్, జడపల్లి సూర్యా,కాకులూరు నారాయణ పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం 4వదపా వాయిదా

**వింజమూరు ,ఫిబ్రవరి24ప్రభాతవార్త:** వింజమూరులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వరుసగా 4వసారి కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపిడిఒ ప్రసన్నకుమారి తెలిపారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గతంలో మూడుదపాలు వివిధ కారణాలతో వాయిదా వేస్తూ వచ్చారు. గతంలో ఒకవర్గం ఎంపిటిసి సభ్యులు గతంలో ఉన్న ఎంపిడిఒ సభ్యులను అవమానపరుస్తూ ఏకపక్షధోరణితో వ్యవహరించడంతో అప్పట్లో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు కూడా చేశారు. 4వసారి అయినా సమావేశం సజావుగా జరుగుతుందని అందరూ ఊహించినప్పటికీ మళ్ళీ వాయిదా పడడం మండల అభివృద్ధికి ఆటంకంగా ఏర్పడింది. ఎంపిపి వ్యతిరేక వర్గం ఈసందర్బంగా మాట్లాడుతూ ఎంపిడిఒ ఒంటెద్దు పోకడల వలన సమావేశానికి హాజరైనప్పటికీ సమావేశం నిర్వహించలేదని సమావేశానికి మీడియాను కూడా అనుమతించకపోవడం దారుణమన్నారు. సమావేశంలో చర్చించాల్సి న అంశాలను ముందుగానే ఎంపిడిఒ దృష్టికి తీసుకెళ్ళినా ఆమె నిరాకరించిందన్నారు. ఎన్నికల కోడ్ నెపంతో మీడియాను అనుమతించనని ఎంపిడిఒ తేల్చి చెప్పారన్నారు. అయినప్పటికీ ఎంపిటిసి సభ్యులు సమావేశాన్ని వీడియోతీయించాలని ఎంపిడిఒను అభ్యర్ధించామని అయినా ఆమె ససేమిరా అనడంతో సమావేశానికి హాజరు కాలేదని వారు తెలిపారు. ఈ విషయమై "ప్రభాతవార్త" ఎంపిడిఒ ను వివరణ కోరగా సమావేశానికి వచ్చిన సభ్యులను రిజిస్టర్‌లో సంతకాలు చేయమని చెప్పగా వారు నిరాకరించడంతో ఎంపిపి అనుమతితో కోరం లేనందువలన సమావేశాన్ని వాయిదా వేశామన్నారు. సమావేశం సజావుగా జరిగేందుకు జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి సభ్యులకు చెప్పినప్పటికీ తమ బాధలు తమకున్నాయని తాము మీడియాను అనుమతించి సమావేశంలో చర్చించిన అంశాలన్నింటిపై ఆమోదమైన వాటిని తీర్మానించాలని అలా అయితే సమావేశానికి హాజరవుతామని తెలపడంతో ఈ విషయంపై కొద్దిసేపు చర్చలు జరిగి అనంతరం సమావేశాన్ని వాయిదా వేశారు. ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, ఎంపిటిసి సభ్యులు , మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నేడు జడ్పీస్ధాయి సంఘ సమావేశం



నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త జిల్లాపరిషత్ నెల్లూరు నూతన భవనంలో శనివారం స్థాయి సంఘం సమావేశం నిర్వ హిస్తున్నట్లు సీఈవో బి.చిరంజీవి తెలి పారు.ఉదయం 10:30గంటల నుండి మ ధ్యాహ్నం 3గంటల వరకూ ఈ సమావేశం జరుగు తుందన్నారు.ఏడుస్ధాయి సంఘ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ప్రణా ళిక,ఆర్ధిక విషయాలతోపాటు గ్రామీణాఅభివృద్ధిపై చర్చిస్తామని చెప్పారు.

## శాసనమండలి రద్దు అన్నారు.....మళ్లీ ఎన్నికలా!

**కందుకూరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు నాలుకల ధోరణి అవలంభిస్తున్నారని టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోచిపాతల మోషే విమర్శించారు.రెండేళ్ల క్రితం శాసనమండలి రద్ద చేస్తున్నట్లు ప్రకటించి మళ్లీ ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.శాసనమండలి వల్ల అధిక ఖర్చు ఉందని ప్రచారం చేసిన వైసిపీనేతలు ఇప్పుడు ఏమి జవాబు చెబుతారని ప్రశ్నించారు.అప్పుడు ఖర్చు చూపి మండలం రద్దు చేయాలన్ని ప్రయత్నించారని మళ్లీ ఇప్పుడు ఎన్నికలు పెట్టి సామాజిక కుల అభ్యర్థుల పేరుతో రాజకీయం చేస్తున్నారనివిమర్శించారు.ఇది జగన్‌మోహన్‌రెడ్డి రెండు నాలుకల ధోరణికాదా అని మోషే గుర్తుచేశారు.

## కాలువలలో పూడికలు తీయాలంటు వినతి



**కలువాయి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** మండలకేంద్రమైన కలువాయిలోని పలుప్రాంతాలలో ఉండే కాలువలలో మురికి,చెత్తా చెదారాలను తొలగించాలంటు జనసేన పార్టీ నాయకులు పెరంకొండ మనోహార్ ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయితీ కార్యదర్శి సుధాకర్‌కి వినతిపత్రం అందజేశారు.అదే విధంగా దోమలు ప్రబలకుండా పలు చర్యలు తీసుకోవాలంటు వారు కోరారు.

## ఆయుష్మాన్ భారత్‌పై స్పెషల్ డ్రైవ్



**సైదాపురం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మండలంలో ఎంపీడీవో ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 19 సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు శుక్రవారం ఆయు ష్మాన్ భారత్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపీడీవో వెంకటేశ్వర్లు మం డల పరిధిలోని మర్లపూడి, చాగణం, కొమ్మి పాడు గ్రామ సచివాలయాలను సందర్శించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయు ష్మాన్ భారత్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్డులకు సంబంధించి ఏ విధంగా జనరే ట్ చేయాలో నిర్దేశించి వారికి ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం శనివారం కూఆ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ వలంటీర్లు ఈ స్పెషల్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలని ఆదేశించారు.

## ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెరటి కోళ్లు పంపిణీ



**సైదాపురం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాలూరు, అనంతమ డుగు గ్రామాల్లోని ఒంటరి మహిళలు, విక లాంగులకు ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో శుక్రవారం పెరటి కోళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఫౌండేషన్ అభి వృద్ధి అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ భూమి లేని వారికి వారి ఆదాయ వనరు లు మెరుగుపరచుకునేందుకు ఈ పెరటి కోళ్ల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా రైతులకు ఉచిత పశు వైద్య శిబిరం, వర్మికంపోస్టు తయారు చేసుకునేందుకు కూడా రైతులకు వర్మి యూనిట్లు, నిమ్మలో ఎండుకొమ్మలు కత్తిరించేందుకు కత్తెరలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాలూరు ఎంపీటీసీ ఈశ్వరరాజు, అనంతమడుగు ఎంపీటీసీ వెంకటరమణ, కమ్యూనిటీ ఫెసిలేటర్లు మస్తానమ్మ, గోపాల్, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం మరువలేనిది



**కొండాపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలకు దాతలు అందిస్తున్న సహకారం మరవలేనిదని కొండాపురం డిప్యూటీ తహశీల్దార్ కోటేశ్వరరావు కొనియాడారు. శుక్రవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్ ప్రధమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న 153 మంది విద్యార్థులకు మన ఫౌండేషన్ సభ్యులు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న డిప్యూటీ తహశీల్దార్ కోటేశ్వరరావు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. మన ఫౌండేషన్ అధ్యక్షులు మన్నేటి వెంకటరెడ్డి నియోజకవర్గంలో చాలా పాఠశాలలకు సహకారం అందించడం ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు జరిగే పరీక్షలలో బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఖాదర్‌బాషా మాట్లాడుతూ మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెంకట్‌రెడ్డి మన ఫౌండేషన్‌ను 2015లో ప్రారంభించారన్నారు. అప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు దాతృత్వం చాటుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన ఇంటికి నష్టపరిహారం చెల్లించాలి



**బుచ్చి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం 4 వవార్డు ఖాదర్‌నగర్ నందు 2022 డిసెంబర్ 23న 25 సంవత్సరాలుగా నివాసంటున్న షేక్ ఖాదర్‌మస్తాన్ ఇంటి ముందు డ్రైనేజి నిర్మాణం త్వకాలతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా ఒక అడుగు ముందుకు తవ్వడం వల్ల ఇంటి గోడకూలి రేకులు పగలిపోయి ఇల్లు నేల కొరిగిందని వారికి నష్టపరిహారం చెల్లించాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ లీగల్ టీం ద్వారా డిమాండ్ చేశారు.వారికి నష్టపరిహారం చెల్లించకుంటే జనసేన పార్టీ ఆధ్వర్యంలో బాధితులకునష్టపరిహారం చెల్లించే వరకు పోరాటం సాగిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్త పాటుకాశిప్,షామీర్ వెంకటసాయి,బుషిబా లాజి,కంధర్,అమీన్,ప్రశాంత్‌గౌడ్,షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలి



కోవూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల విశ్రాంతి ఉద్యోగులకు 1 వతేది పెన్షన్ చెల్లించడమే కాకుండా పిఆర్‌సి బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘం కోవూరు శాఖ అద ్యక్షులు ఎ.సుబ్బారావు తెలిపారు.కోవూరులోని బైనాసన్స్ కళ్యా ణ మండపం ప్రాంగణంలో శుక్రవారం కోవూరు శాఖ కార్యనిర్వాహకుల సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బం గా ఆయన మాట్లాడుతు బకాయి వున్న కరువు భత్యానికి కూడా నిధులు విడుదల చేయాలని అదే విధంగా లైఫ్‌సర్టిఫికేటు సమర్పించేందుకు ప్రబుత్వం మరో రెండుమాసాలు గడువు పొడిగించాలని అన్నారు. కార్యదర్శి జయరామయ్య,కోశాదికారిఎ.వెంకయ్య, పరబ్రహ్మం,ఎం వెంకటేశ్వర్లు,శంకుతల,తదితరులున్నారు.

## జగన్ ప్రభుత్వం రైతులను విస్మరించింది



**బుచ్చి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతులను పూర్తి స్థాయిలో విస్మరించిందని బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని బిజెపి కార్యలయంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌దివస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు వైసిపిలో ఇరిగేషన్ మంత్రి అంబటిరాంబాబు డ్యాన్స్‌లు వేయడం తప్ప ఆయనకు ఇరిగేషన్ మీద ఎటువంటి అవగాహన లేదని అన్నారు. రైతులకు సంబంధించి 38 కోట్లు కుంభకోణం జరిగిందని దానిని పూర్తిగా వెలికి తీయాలని డిమాండ్ చేశారు. ఆర్‌బికె కేంద్రాలు పూర్తి స్థాయిలో విఫలమైయ్యాయని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డికి అసలు వ్యవసాయం మీద అవగాహన లేదని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి లక్షకోట్లు దేశ వ్యాప్తంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి కేటాయించారని అందులో వ్యవసాయానికి పెద్ద పీట వేశారని అన్నారు. నరేంద్రమోడీ దేశంలో 10 వేల కోట్ల మంది రైతుల ఖాతాలలో సంవత్సరానికి 6 వేల రూపాయాలు జమ చేస్తున్నారని చెప్పారు. ప్రజలందరు నరేంద్రమోడీ నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. నమో కిసాన్ సమ్మాన్ దివస్ పదకం ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రైతులందరికి ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ నాయకులు ఇనుగూరు బాలయ్య మాట్లాడుతు కేంద్రం నిధులు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం చేసినట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి సాధించిందని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల అద్యక్షులు గండి రఘురామయ్య, కిసాన్‌మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు బొర్రు అంకయ్య, సీనియర్ బిజెపి నాయకులు ఇనుగూరు బాలయ్య, మాచవరం శ్రీనివాసులు, కిసాన్‌మోర్చ నాయకులు గంజం పెంచలప్రసాద్ , వెన్నపంట బాలరాఘవరెడ్డి, సన్నపురెడ్డి అంకిరెడ్డి, మహిళా మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి ఆలూరు నాగవేణి, మండల ప్రధానకార్యదర్శి పెజ్జాయి కృష్ణారెడ్డి, కొప్పులు మస్తానయ్య, అశోక్‌రెడ్డి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## డిఎల్‌డివోచే సచివాలయాల తనిఖీ



**బిట్రగుంట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని బోగోలు 1, 2, విశ్వనాధరావుపేట 1వ సచివాలయాలను కావలి డివిజన్ అభివృద్ధి అధికారిణి ఎస్. కనకదుర్గాభవానీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయాలలో సిబ్బంది హాజరుతో పాటు డ్రస్ కోడ్, వివిధ రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం సిబ్బందికి ఆమె పాలనాపరమైన పలు అంశాలపై ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సంక్షేమ పథకం లబ్ధిదారునికి క్షేత్ర స్థాయిలో పారదర్శకంగా అందేలా చూడాలని ఆమె ఆదేశించారు. ఈ నెల 26, 27 తేదిల్లో సచివాలయాల పరిధిలోని ఆధార్ కేంద్రాలలో జరుగుతున్న ఆధార్ స్పెషల్ డ్రైవ్‌పై వాలంటీర్ల ద్వారా అందరికీ అవగాహన కలిగించాలని ఈ కార్యక్రమం విజయవంతమయ్యేలా చూడాలని సూచించారు. ఆమె వెంట ఎంపిడివో గోవిందరావు, ఇవోపిఆర్‌డి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గ్లోబల్ గేమ్స్ గాలా



**బుచ్చి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని గ్లోబల్ ఇంగ్లీషుమీడియం స్కూల్ నందు గ్లోబల్‌గేమ్స్ గాలా కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మొదటగా విద్యార్ధులు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున ముంబాయి రహదారిలో ర్యాలీ నిర్వహించారు. మొదటి రోజు సందర్భంగా విద్యార్ధులకు రన్నీంగ్‌రేస్ నిర్వహించారు. కరస్పాండెంట్ గౌసియాబేగం మాట్లాడుతు విద్యతోపాటు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ఆటలద్వారా శారీరక ,మానసిక ఉన్నతి తోడ్పడుతుందనివ అన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్ధులు రకరకాలు విన్యాసాలు చేయగా చూపర్లను ఆకట్టుకుంది.

## రుద్రకోటలో అభిమానులను పరామర్శించిన వంటేరు



**కావలి రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలోని తన అభిమానుల నివాసాలకు వెళ్లి కావలి మాజీ శాసనసభ్యులు, వైసిపి రాష్ట్ర రాజకీయ సలహా కమిటీ సభ్యులు వంటేరు వేణుగోపాలరెడ్డి పరామర్శించారు. సూరే వెంకారెడ్డి మోకాళ్ళ సర్జరీ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. వారి నివాసానికి వంటేరు వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు. అదే గ్రామానికి చెందిన వాకా పెద్ద యానాదిరెడ్డి ఇటీవలకాలంలో పాము కాటుకు గురై చికిత్స తీసుకుంటుడటంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. వంటేరు వేణుగోపాల్‌రెడ్డి రుద్రకోట గ్రామానికి రావడంతో ఆయన అభిమానులు, సన్నిహితులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వంటేరు అభిమానులు శేఖర్‌రెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు, వాకా బ్రహ్మారెడ్డి, లింగారెడ్డి, నారపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాలకొండ వేలంపాటల ఆదాయం రూ.61.92లక్షలు



**వలేటివారిపాలెం పిబ్రవరి 24, ప్రభాతవార్త** మండలంలోని సుప్రసిద్ధ శ్రీ వరాలయ్యాద్రి లక్ష్మీనరసింహాస్వామివారికి శుక్రవారం నిర్వహించిన వేలం పాటలద్వారా రూ.61.92లక్షల మేర ఆదాయం సమకూరింది. స్వామివారి సన్నిధిలో ఏప్రిల్ 1, 2023 నుంచి మార్చి 31, 2024వరకు 2 కొబ్బరి కాయల షాపులు నిర్వహించుకొను హక్కు, ఆలయానికి జమ అయిన కొబ్బరి చిప్పలును వసూలు చేసుకొను హక్కునకు అద్దాలు పొటోలు అమ్ముకొను హక్కునకు బహిరంగ వేలం నిర్వహించారు. ఆలయ సహాయ కమీషనర్ కె.బి శ్రీనివాసరావు ఆధ్వర్యలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కందుకూరు జనార్దనస్వామి ఆలయ అధికారి వి.బైరాగి చౌదరి పర్యవేక్షించారు. కొబ్బరి చిప్పలు వసూలు చేసుకొను హక్కును కామినేని రఘురామయ్యకు రూ.17.50లక్షల కు ఖరారు అయింది. అదేవిధంగా జాలారి ప్రసాద్ రెండు కొబ్బరికాయల షాపులను రూ.20.27లక్షలకు, అద్దంలు పోటోల షాపును 24.15లక్షలకు కైవసం చేసుకున్నారు. ఇక పోతే తలనీలాలు పాటకు హెచ్చుపాటదారు రానందున వాయిదా పడింది. అయితే గత ఏడాది ఈ 4పాటలుకు 67.55లక్షలు ఆదాయం రాగా, ఈ సారి 61.92లక్షలే వచ్చింది. అంటే రూ.5.63లక్షల ఆదాయం తగ్గినట్లయింది. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాసులు, సహాయకులు వెంకటేశ్వరరావుతోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యాచార నిందితుడు అరెస్టు

**కోవూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఎన్. పవన్‌ను గురువారం రాత్రి అరెస్టు చేసినట్లు రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు. నిందితుడిని అరెస్టు చేయడంలో ప్రత్యేకంగా దృష్టి సారించిన కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వరరావులను అభినందిస్తున్నట్లు ఈ సందర్భంగా డీఎస్పీ తెలిపారు.

## ర్యాగింగ్, గంజాయిలపై ఉక్కుపాదం మోపాలి



**కావలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** కావలి పట్టణంలో ర్యాగింగ్, గంజాయిలపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని జనసేన పార్టీ నాయకులు యం.వి.సిద్దు డిమాండ్ చేశారు. అలాగే క్రికెట్ బెట్టింగ్, జూదాలను అరికట్టాలని కోరారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కావలి పట్టణంలో గంజాయి మత్తులో బాలిక గొంతు కోయడం చాలా దారుణమైన సంఘటన అన్నారు. దేవుడు దయవల్ల ఆ బాలికకు ఏమి కాలేదు కాబట్టి సరిపోయిందన్నారు. మత్తు ఎంత అనర్ధాలకు దారితీస్తుందో ఈ సంఘటన రుజువు చేస్తుందన్నారు. కళాశాలలో యువతకు గంజాయి సరఫరా అవుతున్నది అందరికి తెలిసిందేనన్నారు. ఏ చిన్న సంఘటన జరిగినా కళాశాల యాజమాన్యాలు వారి కళాశాలలకు చెడ్డపేరు వస్తుందని జరిగిన సంఘటనలను తొక్కిపెడుతున్నారని విమర్శించారు. ర్యాగింగ్ హద్దులు మీరుతుందన్నారు. బయట వ్యక్తులు విద్యార్థులను ప్రభావితం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా పోలీస్ యంత్రాంగం ప్రతిపక్షాలు చేసే ప్రజా పోరాటాలు నిలువరించేందుకే కాకుండా గంజాయి, మత్తు పదార్ధాలు సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అవగాహన, చైతన్య కార్యక్రమాలు అవసరమన్నారు. వీటి మూలాలు నివారించాల్సిన బాధ్యత పోలీసులపైన వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత తోట శేషయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగవుంట...వంటేరు వేణుగోపాల్‌రెడ్డి



**వరికుంటపాడు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఒక అవకాశం కల్పిస్తే ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్నివిదాల అభివృద్ధిచేస్తానని తనకు తోడుగనిలిచిన ప్రతికార్యకర్తకు అండగనిలుస్తానని కావలి మాజీశాసనసభ్యుడు వై.సి.పి రాష్ట్ర రాజకీయ సలహాకమిటి సభ్యుడు వంటేరువేణుగోపాలరెడ్డి అన్నారు. మండలకేంద్రమైన వరికుంటపాడులోని వైసిపి మాజీ మండల ప్రధానకార్యదర్శి బొడ్డు వెంకటేశ్వరరెడ్డి నివాసంవద్ద శుక్రవారం మండలనాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమపదకాలతో ప్రజలను ఆర్ధికంగ బలోపేతం చేస్తున్నాడని రాష్ట్రాన్ని అభివృద్ధిపదంలో ముందుకు తీసుకెళుతున్నాడన్నారు. గత రాజకీయనేతలకు భిన్నంగ జగనన్న అశయసాధనే లక్ష్యంగ మెట్టప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. నేడు తనకోసం కష్టపడిన ప్రతికార్యకర్తకు అన్నివేళల అందుబాటులోవుంటు వారి సంక్షేమంకోసం కృషిచేస్తానని హామీయిచ్చారు. గతంలో తాను ఎం.ఎల్.ఎగ ప్రాతినిద్యంవహించిన కావలి నియోజకవర్గంతోపాటు జలదంకి మండలంలో ఉన్నప్రజానీకాన్ని అడిగితే తానుచేసిన అభివృద్ధి ఏంటో తెలుపుతారని తాను ఆర్.టి.సి చైర్మన్‌గ ఉన్న కాలంలోనే నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండును కావలి డిపోను అభివృద్ధిచేసి అనేక సుదూరప్రాంతాలకు బస్సులను ఏర్పాటుచేసిన ఘనత తనదేనని తెలిపారు. ఏనాడుకూడా నాయకులనుండికాని కార్యకర్తలవద్ద నుండికాని ఎటువంటి టాక్సులు వసూలుచేయని ఘనత తనకే దక్కుతుందన్నారు. ఏనాడుకూడ డబ్బులిచ్చి నేతలను కొనుక్కునే అవసరం లేదన్నారు. రాసున్న ఎం.ఎల్.సి ఎన్నికలలో వై.సి.పి పట్టభద్రుల అభ్యర్ది నిరంతర శ్రామికుడు ప్రజల మనిషి అయిన పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని ఉపాధ్యాయ ఎం.ఎల్.సి అభ్యర్ది చంద్రశేఖరరెడ్డిలను భారి మెజారిటితో గెలిపించి జగనన్నకు కానుకగఅందించాలని మండలనేతలను కోరారు ఈకార్యక్రమంలో ఉదయగిరి మాజీ మర్కెట్‌కమిటి చైర్మన్ షేక్ అలీఅహమద్, వింజమూరు జట్.పి.టి.సి సభ్యుడు గణపంబాలకృష్ణారెడ్డి, మాజీ సొసైటి అధ్యక్షులు గుంటుపల్లి రామాంజనేయులు, మాజీ మండల కన్వీనర్ మండలపు తిరుపతినాయు డు, ఉదయగిరి మాజీ జట్.పి.టి.సి వెంకటరెడ్డి, సర్పంచ్‌లు కొండిపోగు దిలీప్‌కుమార్, నాగరాజు, ప్రభాకర్‌రెడ్డి, వై.సి.పినేతలు గవదకట్లమల్లికార్జున, భాస్కర్‌రెడ్డి, మాగంటి.శ్రీనివాసులు, దాసరి ఎర్రవోబయ్య, విజయకుమార్‌రెడ్డి, నరసారెడ్డి, పోలుబోయిన మల్లికార్జున, మండల కోఆప్షన్ సభ్యుడు జిలానీభాష, కుందూరు కొండయ్య, గుమ్మళ్ళ రమేష్, మండలంలోని పలువురు సర్పంచ్‌లు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్



**కందుకూరు, ఫిబ్రవరి24, ప్రభాతవార్త** మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని కందుకూరు పట్టణంలో వైసీపీ నేతలు ప్రారంభించారు. బిలాల్‌నగర్‌లోని సచివాలయ కన్వీనర్లు, గృహసారధుల అవగాహన కార్యక్రమం 30వ వార్డులోని నాంచారమ్మకాలనీలో జరిగింది. గృహసారధులు తమ పరిధిలోని ప్రాంతాలను సందర్శించి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనుల గురించి కూడా తెలియ జేయాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్.రఫీ, రెహ్మాన్, పల్నాటి చెన్నయ్య, ముప్పవరపు కిషోర్, జాజుల కోటేశ్వరరావు, పాశం కొండయ్య, గణేశం గంగిరెడ్డి, రావులకొల్లు బ్రహ్మానందం, దాసరి మాల్యాద్రి, గ్యారా మనోహర్, పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు. కార్యక్రమం ముందు డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కార్యక్రమం నిర్వహించారు.

## ఉపాధి, స్కిల్ ట్రైనింగ్ అవగాహనా సదస్సు




**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త** నెల్లూరు మి నర్వ గ్రాండ్ హోటల్లో ఉపాధి కల్పనా అధికారి ఏ.సురేష్‌కుమార్ స్కిల్ ట్రైనింగ్, ఎంప్లాయి మెంట్‌పైనా న్షియల్‌పై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంసి సి, ఎన్సిఎస్ పోర్టల్, టిసిఎస్, మైక్రోసాఫ్ట్, దిగి సాక్ష్యం మొద లనై అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో జేఈఓ, డిఎస్‌డిఓ, జేడీఎం, సేవ్‌ద చిల్డ్రన్ ఎన్జీఓ తదితరులు పాల్గొన్నారు.

## సెబ్ కార్యాలయం వద్ద ఆందోళన

**ఉదయగిరి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** ఉదయగిరిలోని ఇందిరానగర్ ప్రాంతంలో నాటుసారా నిలువలు ఉన్నాయని సెబ్ అధికారులు అనుమానంతో లక్ష్మీదేవి అనే మహిళను అదుపులోక తీసుకోవడంతో ఆప్రాంత వాసులు ఆగ్రహావేశాలకు లోనై ఉదయగిరి సెబ్ కార్యాలయాం వద్ద ఆందోళన చేపట్టారు. ప్రశాంతంగా కాపురాలు చేసుకునే తమ కాలనీలోఅధికారలు నాటుసారా నిలువలు ఉన్నాయని తమ ప్రాంతవాసులపై నిందలు వేసి అధికారులు అవమాన పరస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రాంతకు చెందిన లక్ష్మీదేవి అనే మహిళను అక్రమంగా అరెస్టు చేశారని వెంటనే ఆమహిళను విడిచిపెట్టాలని అధికారులతో వాదనకు దిగారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు నిరసన వ్యక్త చేశారు.

## వడ్డెర కులస్తులకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కల్పించిన సీఎంకు రుణపడి ఉంటాం



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే శాసనమండలిలోనికి ఇప్పటివరకు అడుగు పెట్టని వడ్డెర కులస్తులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వడ్డెర కులస్తులు పార్టీల కతీతంగా రుణపడి ఉంటారని వడ్డెర సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు మల్లి నిర్మల అన్నారు. శుక్రవారం నగరంలోని హోటల్ శివంలో ఆ సంఘం నేతలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తమకు ముఖ్యమంత్రి సముచిత స్థానం కల్పించి రెండు ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించడం హర్షదాయకమన్నారు. గుంటూరు నియోజకవర్గం, చంద్రగిరి ఏసురత్నం, కైకలూరు నియోజకవర్గం జయమంగళ వెంకటరమణలకు శాసనమండలిలోకి అవకాశం కల్పించారన్నారు. ముఖ్యమంత్రికి రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. అదేవిధంగా తమ వడ్డెర చిరకాల కోరిక వడ్డెర కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చగలరని, అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి ప్రతి పాదనలు పంపగలరని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. రానున్న 2024 ఎన్నికల్లో తమ వడ్డెరలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలకు సీట్లు కేటాయించగలరని ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వడ్డెర కుల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మానికి జిల్లా అధ్యక్షుడు గుంజి మహేష్, గౌరవ అధ్యక్షుడు తన్నీరు కోటయ్య, బెల్లంకొండ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి గుంజినరేష్, గౌరవ అధ్యక్షులు వల్లెపు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులుగోపి, ట్రెజరర్ గుంజి వెంకట రాజు, గుంజి మనోహర్, బెల్లంకొండ వెంకమ్మ తదితరులు వడ్డెర సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## త్వరలో బలిజ, తెలగ, కాపు సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన

**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** నెల్లూరు నగరం బాలాజీనగర్‌లోని బలిజ, తెలగ, కాపు సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయడం జరుగుతుందని జిల్లా కార్యదర్శి పసుపులేటి శ్రీరామమూర్తి తెలిపారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని ఆ సంఘం స్థలం కేటాయింపు ఆవరణలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి పసుపులేటి శ్రీరామమూర్తి మాట్లాడుతూ విశ్రాంత యూనియన్ బ్యాంక్ మేనేజర్, స్వర్గీయ ఎస్.జి.కె.మూర్తి ఆనాటి కొందరు పెద్దల సహకారంతో ఈ స్థలాన్ని సమకూర్చిపెట్టి కార్యవర్గాన్ని నియమించి బదిలీపై వెళ్లారని పేర్కొన్నారు. ఆ కార్యవర్గ సభ్యులు ఆ స్థలంలో భవన నిర్మాణం తలపెట్టిన ఆర్థిక పరిస్థితుల వలన భవన నిర్మానం కొంత ఆలస్యమైందని, ప్రస్తుతం కొందరు పెద్దల ప్రోత్సాహం వలన ఈ కార్యవర్గం త్వరలో భవన నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.వి.ఎస్.గిరి మాట్లాడుతూ త్వరలో ముఖ్య పెద్దలతో సంప్రదించి శంకుస్థాపన తేదీని ఖరారు చేసి తెలియజేస్తామని చెప్పారు. బలిజ పెద్దలు భవన నిర్మాణానికి సహకరించాల్సిందిగా కోరారు.

## విద్యతోనే బంగారు భవిష్యత్తు



**ఉలవపాడు, ఫిబ్రవరి24, ప్రభాతవార్త** మండలకేంద్రమైన జివిఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 45వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యతోనే విద్యార్ధులకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. విద్యను నిర్లక్ష్యం చేసిన వారికి భవిష్యత్తు శూన్యంగా మారుతుందని చెప్పారు. పెద్దలు చెప్పిన మాటలుగౌరవించి పాటించిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క తల్లిద ండ్రులు బిడ్డల భవిష్యత్తుబాగుండాలని కష్టపడతారని వారి నమ్మకాన్ని విద్యార్ధులు నిలబెట్టాలని కోరారు. కళాశాల మధ్యాహ్న భోజనానికి సహకరిస్తున్న హేచరీ యజమానులకు అయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎల్.చెంచమ్మ, తహశీల్దార్ షేక్.మహ్మద్ హుస్సేన్, ఎస్సై టి.త్యాగరాజు, కళాశాల అద్యాపక, అద్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## యంఎల్‌సీగా మేరిగా ఏకగ్రీవం పట్ల రాపూరులో సంబరాలు

**రాపూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యునిగా ఏకగ్రీవంగా మేరిగ మురళీధర్ ఎన్నికైన సందర్భంగాశుక్రవారం రాపూరులో వైసిపి నాయకులు సంభరాలు నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లో పెద్ద ఎత్తునబాణసంచా కాల్చి సంభరాలు నిర్వహించారు. వైసిపి ఆవిర్భావం నుండి పార్టీని నమ్ముకోని పనిచేసిన మేరిగ మురళీధర్ సేవలనుగుర్తించిన రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆయనకు స్థానిక సంస్థల నుండి యంఎల్‌సిగా అవకాశం కల్పించారన్నారు. ఆయన ఈ రోజు ఏకగ్రీవంగా ఏంపిక కావడం అభినందనీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్‌కన్వినర్ దందోలు లక్ష్మీ నారాయణ రెడ్డి, నాయకులు ఏటూరు మురళీమోహన్ రెడ్డి, ఏటూరు విజయశేఖర్ రెడ్డి, మాదమాల పిచ్చి రెడ్డి, దమ్మాయి రమణయ్య, నాగా ప్రకాష్ రెడ్డి, మూరంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## ఆటో, ద్విచక్ర వాహనం ఢీ వ్యక్తి మృతి

**రావిగుంటపల్లి(రాపూరు), ఫిబ్రవరి 24 ప్రబాతవార్త** రాపూరు..గూడూరు రోడ్డులోని రావిగుంట పల్లి గ్రామం రోడ్డు వద్ద శుక్రవారం రాత్రి ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీకోన్నసంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. సైదాపురం మండలం, కృష్ణారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఒక మహిళ తన చిన్నారికిఆరోగ్యం బాగలేక పోవడంతో రాపూరుకు వచ్చి ఆసుపత్రిలో వైద్యం చేయించుకోని ఆ గ్రామానికి చెందిన ఆటోలో వెలు తుండగారావిగుంటపల్లి రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీ కోనడంతో ద్విచక్రవాహనంపై వున్న రాపూరు మండలంనవాబుపేట గ్రామానికి చెందిన గిలకపాటి రాజయ్య(30), అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలోని వారికి స్వల్ప గాయాలుఅవ్వడంతో వారిని చికిత్స నిమిత్తం రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కాంతి కుమార్ తెలిపారు.

## వైఎస్ఆర్ క్రాంతి పథకం క్షేత్ర స్థాయి సమీక్షా సమావేశం

**కావలి రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** వైఎస్ఆర్ క్రాంతి పథకం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కావలి ఏరియా క్షేత్ర స్థాయి సిబ్బంది సమీక్షా సమావేశం కావలి పట్టణంలోని గొట్టిపాటి కొండపనాయుడు కళ్యాణమండపంలో శుక్రవారం జరిగింది. ఈ సమీక్షా సమావేశానికి వైఎస్ఆర్ క్రాంతి పథకం సంచాలకులు కె.వి.సాంబశివారెడ్డి, అదనపు పథక సంచాలకులు రాజులు ముఖ్యఅతిధులుగా పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడారు. మార్చి 31వ తేది లోపు శ్రీనిధి ఉన్నతి సిఐఎఫ్, విఆర్‌ఎఫ్ రికవరీ తప్పనిసరిగా వుండాలని నిర్దేశించారు. జీవనోపాదుల ఫుడ్ ప్రాసెస్ క్రింద ప్రతి గ్రామంలో ఒక యూనిట్ కింద కారం మిల్లులు, పచ్చడి తయారీ, ఇస్తరాకుల తయారీ ఇలాంటి యూనిట్లు ప్రతి గ్రామంలో కనీసం ఒకటి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంఘాలు, సంఘబంధాల సమావేశాలు సక్రమంగా జరగాలని తెలిపారు. సంఘబంధాలు, సంఘాల గ్రేడింగ్ 80శాతం పైన వుండాలని తెలిపారు. చేయూత సేల్స్ వారంవారం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి ఏరియా క్షేత్ర స్థాయి సిబ్బంది, ఏరియా కోఆర్డినేటర్ జి.మధుసూదన్‌రావు, జిల్లా డిపియంలు, విఏవోలు, ఎపియంలు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలి



గుడ్లూరు, ఫిబ్రవరి24, ప్రభాతవార్తబడ్జెట్‌లో ఉపాధిహామీ చట్టానికి నిధులు పెంచాలని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలంచేవూరు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధిహామీపని ప్రదేశాన్ని జి.వెంకటేశ్వర్లు, సీపీఎంనేత ఎన్.వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధిహామీ పథకానికి నిధులు తగ్గించి, నిర్వీర్యంచేయడానికి కుట్ర చేస్తుందని అన్నారు. కార్మిక కుటుంబాల జీవితాలు మెరుగు పడాలంటే బడ్జెట్‌లో ఉపాధి హామీపథకానికి 1లక్షా50వేల కోట్లు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. 5వారాలు పనిచేస్తే కేవలం 3వారాలు మాత్రమే డబ్బులు పడుతున్నాయని, మిగిలినవి రావడంలేదని, కొంతమందికి నెలల తరబడి పని చేసినా డబ్బులుపడటంలేదని కూలీలు నాయకులు వద్ద వాపోయారు. ఉపాధి కూలీల సమస్యలు అధికారులు జోక్యం చేసుకునిసమస్యలు పరిష్కరించాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. లేకుంటే సోమవారం మండలంలోని ఎంపిడివోకార్యలయం ఎదుట ఉపాధి కూలీలతో ఆందోళన చేస్తామని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వెంకటేశ్వ ర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.